అంజలీ పిక్చర్సు సమర్పించు

467


స్వర్ణమంజరి

1962













STUDIO
SARMA J.V.S

తారాగణం

యన్. టి. రామారావు ★ ★ అంజలీదేవి

రాజనాల ★ ★ కన్నాంబ

నాగయ్య ★ ★ జయంతి

పద్మనాభం ★ విజయకుమారి ★ మహేశ్వరి

★

పేకేటి * అల్లు రామలింగయ్య * సుబ్రమణ్యం

రామచంద్రరావు * సి. హెచ్. సత్యం

కొమ్మురెడ్డి * శాస్త్రి

రామకృష్ణ (గెస్టు ఆర్టిస్ట్)

'పెడ్రో' (Jr.) (చింపాంజీ)

'శివా' (ఏనుగు)

'టిప్పు' (సింహం)

—) ★ (—

నిర్మాత — సంగీత దర్శకుడు :
ఆదినారాయణరావ్

దర్శకత్వం :
వేదాంతం

స్వర్ణమంజరి

(కథ సంగ్రహంగా)

మన భారతదేశపు జానపద సాహిత్యం ప్రపంచఖ్యాతి పొందినది. మన తాత, తండ్రులనాటి సాహసకార్యాలనూ, సాంఘిక ఆచార వ్యవహారాలనూ, నీతినీ, నియమాలనూ తర తరాలవారికి వెలుగు బాటగా, ఆదర్శప్రాయంగా వుండడానికి, పేర్చి కూర్చి మన పూర్వులు మన తరం వారికి అందజేసిన బంగారునిధి. ఆ బంగారు గని నుండి, వెదకి వెలికి తీసిన స్వర్ణ ఖండం యీ కరుణారస పూరితమైన కమనీయ గాథ **"స్వర్ణమంజరి"**

"స్వర్ణమంజరి" అందాలరాశి నాట్య గానాలలో అందెవేసిన చేయి. యువరాజు చంద్రభాను జన్మదినోత్సవంనాడు తన కాలి గజ్జె ఘల్లు మనిపించి, అతని మనసు ఝల్లు మనిపించింది. ఆ యిరువురి ప్రేమా ఆ నాటినుండి మొలకలెత్త సాగింది. రాజగురువు మహేంద్ర శక్తి తేనె పూసిన కత్తి. అతని కన్ను గూడా ఆమెపై పడింది. ఎత్తు వేశాడు. పన్నుగడ పన్ని స్వర్ణను తన రహస్య భూగృహంలో బంధించేడు. తన కామ తృష్ణకు ఆమెను బలి చేయబోగా, దైవబలం వల్ల ఆమె తప్పించుకొని బయటపడింది.

ఈ లోగా స్నేహితుడైన శ్రీముఖునితో, లోక సంచారానికి బయలు దేరిన యువరాజును సంగీత వృక్షం, ఆకాశమార్గాన ఎగరేసుకొని పోయి ఒక విచిత్రమైన కొలను ఒడ్డున పడవేసింది. ఆకొలనులో వున్న "యామిని" అనే మత్స్య కన్య అమాంతంగా వచ్చి యువరాజును నీళ్ళల్లోకి లాక్కెళ్ళి, తన అంద చందాలతో, ఆకర్షించే నాట్యాలతో అతన్ని వశపరచుకొనబోయింది. యువరాజు ససేమిరా, వీల్లేదన్నాడు. అక్కడ కొలను ఒడ్డున వున్న శ్రీముఖుడు 'లత' అనే కన్య వలలో చిక్కుకున్నాడు. ఈ సమయంలో విధి వశాత్తు 'స్వర్ణ' అక్కడికే వచ్చింది. శ్రీముఖుని సాయంతో యువరాజును రక్షించే ఉపాయం 'లత' ద్వారా తెలుసుకొంది. నీటిలో దుమికి 'జల కంఠేశ్వర స్వామి' సన్నిధిని చేరుకొని, ఆయన దయవల్ల మూడు అమోఘ

శక్తులు కల రత్నాలను పొందింది. యువరాజును మత్స్య కన్య మందిరం నుండి తప్పించింది. మత్స్య కన్య పసికట్టి వారిని వెంటాడింది. స్వర్ణ రత్నాలను విసిరి, పర్వతాలనూ, అగ్ని జ్వాలలనూ, జలపాతాన్నీ సృష్టించి మార్గానికి అడ్డంకి కలిగించింది. మత్స్య కన్య యీ అవ రోధాల నన్నిటినీ దాటి స్వర్ణపై విరుచుకుపడింది. కోపోద్దీపితురాలై స్వర్ణ మంజరి చేతులనూ, శిరస్సునూ ఖండించింది. "నరక యాతన ననుభవిస్తూ అలాగే వుండ"మని మాయమైంది. యువరాజు స్వర్ణను వెదుక్కుంటూ వచ్చేడు. చేతులూ, శిరస్సూ, తెగి పడివున్న స్వర్ణను చూచి బోరున విలపించేడు - జల కంఠేశ్వరుని వేడు కొందామని వెళ్లేడు. కొలనులో దుముకగానే మత్స్య కన్య యువరాజును ఒడిని పట్టుకొని తన మందిరంలోకి లాక్కెళ్ళింది. యువరాజు స్వర్ణను కాపాడమని బ్రతిమాలేడు. వచ్చే పౌర్ణమినాటికి తన వద్దకు తిరిగి వస్తానని ప్రమాణం చేస్తే "జీవ సంజీవి"ని యిచ్చి రక్షిస్తానంది. మత్స్య కన్య - గత్యంతరం లేక యువరాజు ! సరే నన్నాడు. స్వర్ణను చేరి 'జీవ సంజీవి'ని ఆమెపై చల్లగానే శిరస్సు యథా తథంగా అతుకు కుంది. చేతులు మాత్రం చేరలేదు. తాను చేతులు లేని కురూపి నయే నని స్వర్ణ విలపిస్తుంది. యువరాజు ఆమెను ఓదార్చి తన రాజ్యానికి తీసుకొనిపోయి స్వర్ణను వివాహం చేసుకుంటాడు. ఇంతలో మత్స్య కన్య యిచ్చిన పౌర్ణమి గడువు సమీపిస్తుంది. సతీ పతు లిద్దరూ ఉద్యాన వనంలో ఆనందంగా వున్న సమయంలో యువరాజును మత్స్య కన్య లాక్కొనిపోతుంది. ఈ సంగతి స్వర్ణకు తెలియదు. యువ రాజు మాయమైనందుకు అంతా విచారసాగరంలో మునిగిపోతారు. కొన్నాళ్ళకు స్వర్ణకు మగశిశువు కలుగుతాడు. అంతా ఆనందంగా వుంటారు. స్వర్ణపై పగ తీర్చుకోడానికి సమయం కోసం వేచివున్న రాజగురువు మాయోపాయంతో యువరాజు చేవ్రాలుతోవున్న ఒక దొంగ వుత్తరాన్ని సృష్టిస్తాడు. ఆ వుత్తరంలో స్వర్ణ తనకు తెలియ కుండా బిడ్డను కన్న కులట అనీ తల్లినీ, బిడ్డనూ, రాజ్యంనుండి తరిమి కొట్టే వరకూ, తాను రాజ్యానికి తిరిగి రానని యువరాజు వ్రాసి నట్టుగా వుంది - పాపం, స్వర్ణను బిడ్డతో సహా రాజ్యంనుండి వెడల గొడతారు. చేతులు లేని స్వర్ణ బిడ్డను పోషించలేక విలపిస్తూ పులులతో నిండిన భయంకరమైన అడవుల్లో ఆపదల నెదుర్కొని కన్న బిడ్డను పోగొట్టుకుంటుంది. ఆ పసికందు పులులమధ్య చిక్కు కుంటాడు.

అక్కడ మత్స్య కన్యను యువరాజును, కొన్ని సాహస కార్యాలు చేసి తనకు శాప విముక్తి కలుగ జేయమని కోరుతుంది. "సరే" నని యువరాజు బయలుదేరి, భయంకరమైన సింహంతోనూ, మొసలితోనూ, నాలుగు తలల డ్రేగనుతోనూ పోరాటానికి సిద్ధ పడతాడు.

యువరాజు చంద్రభాను యీ సాహస కార్యాలను ఎదుర్కొని విజయాన్ని సాధించగలడా ? కన్న బిడ్డకూ, కట్టుకున్న భర్తకూ దూరమైన స్వర్ణ గతి ఏమౌతుంది ? పులులనోటికి ఎరకానున్న పసిబిడ్డ గతి ఏమౌతుంది ? స్వార్థ చిత్తుడైన రాజ గురువు పన్నాగం ఫలిస్తుందా ? లత వలలో చిక్కుకున్న శ్రీముఖుండు ఏమౌతాడు.

విచిత్రమూ, విషాదకరమైన, ఘట్టాలతో,
భయంకరమైన సాహస కార్యాలతో నిండిన
యీ కరుణా రసపూరిత కమనీయ గాథను
వెండి తెరపై చూడండి.

★ ★
★

పాట నెం. 1 నేపధ్యం

వర్ణ: శ్లోకం

మందాకినీ సలిల చందన చర్చితాయ
నందీశ్వర ప్రమధనాధ మహేశ్వరాయ
మందార ముఖ్య బహుపుష్పసుపూజితాయ
తస్మై మకారాయ నమశ్శివాయ.
అంగిక, వాసిత సాధ్విక మిళితం
లలిత లలిత పద లయ విన్యాసం
మహావిష్ణు మర్ధన ధ్వనిత
ధిమి ధిమిత శబ్దజాలం
చతురానన తాళం
వాణీ ముఖరిత వీణాగానం
అనయము, కింకిణి ఘనం ఘన రవం
ఆది దంపతుల తాండవం

మంజరి

ఘనన ఘనన ఘననాదమె నాట్యమ్
నాట్యమే జీవితమ్
హిమగిరి బాల: పరమశివుప్రోల
భావ రాగ లయల వరించె
జన్మ ధన్యమాగా ॥ఘనన॥
నవరస గీతం
అభినయ సమేతం
ఆదిదేవ చరితం - పునీతం
నాట్యమే జీవితమ్ ॥ఘనన॥

పాట నెం. 2 నేపధ్యం

వర్ణ:- మధురమైన గురుదీవెనా
మరపురాని ప్రియభావనా

మంజరి:- కనుమా! కొనుమా! రాజా!
కలలోనేని కనగాలేని నవరాగమాలా ॥మ॥
సరస సంగీత సాహిత్యసీమా
మాకు సరి మేమె గామా
తీయనైన నా పాట విన్నా

రాలు కరగి నీరౌనుగా
కలలోనేని కనగలేని నవరాగ మాలా ॥మ॥

లలిత నాట్యాల మాసాటివారూ
ఇలను లేనే లేరూ
కాలి మువ్వా ఘల్లు ఘల్లు మన్నా
రసిక హృదయాలు ఝల్ ఝల్లనూ
కలలోనేని కనగాలేని నవరాగమాలా ॥మ

పాట నెం. 3 నేపథ్యం

వర్మ:- రావే ప్రణవ రూపిణీ - రావే
నా కళాసాధనాశక్తి నీవే
కళల బలము చవి చూపగరావే ॥రావే॥

జగతిని కళలే జీవాధారం
జరిగె నేడపచారం
కళోపాసికే తీరని ప్రళయమ్
సలుపవే లోక నిలయమ్ - రావే - రావే

పాట నెం. 4 నేపథ్యం

మత్స్య కన్య - ఇతర కన్యలు

మైమరపించే యీ సొగసూ
మురిపించే యీ వయసూ
నీ వేలే చెలీ - నీవే నీవే నీవేలే-
వన్నెచూచి - కన్ను వేసి
నిన్ను బందీనిచేసి

కోరస్:- చిక్కెను నీ మక్కువలో చక్కనిరాజా
మత్స్య:- కన్నె వలపంతా వెలబోసినారా
రారా నన్నేలరా ॥మైమర॥
మరులు సాగే - మనసు లాగే
కలలు వుయ్యాల లూగే
కోరస్:- చిన్నది ఔ నన్నది రమ్మన్నది రాజా
మత్స్య:- రాజా ! యీ రోజు నామోజుతీరా
రారా నన్నేలరా ॥మైమర॥

పాట నెం. 5 నేపథ్యం
మంజరి

తరలిరావా - ననూకావా
శరణు నీవే - మహాదేవ - తరలి
మానసమేలు రాజ సుతుడు
మాయలలో పడిపోయె
దరియే లేని సాగరానా - దారే కనరాదాయే
నీపదమే నమ్మితినీ - ననుగానగరావా ॥తరలి॥

తెల్లని వెండి కొండపైన - తాండవమాడే ఈశా
చల్లని గంగ చందమామ - సిగలో వెలుగు మహేశా
జాలిగలా జలకంఠా - జాలము నీకేలా ॥తరలి॥

పాట నెం. 6 నేపథ్యం
పుష్ప కన్య :-

ఆడేను పాడేనుగా - ఆనంద మీనాడేగా
ఇక స్వేఛ్ఛా వినోదాల హాయిగా ॥ఆడేను॥
కడలి పొంగే తరంగాలపైనా
నిలచి నర్తించలేనా
మింటనెగిరే విహంగాలవెంటా - జంటగా సాగిపోనా
భువిని దివినీ జతగావింపగా ॥ఆడేను॥

పాట నెం. 7 నేపథ్యం
చెలికత్తెలు :-

చూతము రారె చూడ సొంపౌ - కళ్యాణమే వైభోగమే
చెలి సొగసూ యువరాజు మనసూ - కలసీ మెలసీ -
కళ్యాణమే ॥చూత॥

ఆకసమే పందిరిగా - తారకలే పూ మాలలుగా
భూతలమే మరి పీఠముగా - ముత్యపు కోవలె ముగ్గులుగా
రవి చంద్రులే సూత్రాలుగా - నవ రతనాలె తలంబ్రాలుగా
నవదంపతులు జోడూగూడి - కలసీ మురిసే కళ్యాణమే ॥చూ॥

నెలరాణి ఇలు చేరినదే - రాజ్యాలు వెలబోసినదీ
మహారాజూ మనసూగినదీ - మనసూ మనసూ కలసినది
ఆటలరాణిని చేరదీసి - మా కోటకు రాణీవన్నారు
పెళ్ళి పీటలమీద పీలుగా - జతకలసి మురిసే కళ్యాణమే ॥చూ॥

చేతులులేని కోడలనీ - మది జాలినిబూన మహారాణీ
పొంగుచు దానముచేయమని - బంగారపు చేతులు చేయించే
అపరంజి రంగారురాణీ - చూచీ రాజూ లాలించే
యువరాణిని రాజూ లాలించే
బంగరు పూవూతావిచేరే - మంగళకరమౌ కళ్యాణమే ॥చూ॥

పాట నెం. 8 నేపథ్యం

చంద్రభాను - మంజరి - డ్యూయెట్

చంద్ర:- ఇదియే జీవితానందమూ - మధురమగు తొలిరేయి హాయి
మంజరి:- ఇదియే జీవితానందమూ - మధురమగు తొలిరేయి హాయి
చంద్ర:- కమ్మనినవ్వు విరిసేనుపూలా - రమ్మనీ పాన్పుపిలిచేనుబాలా
మంజరి - రమ్మని చెలుకాని కనుసైగలా
ఇద్దరు:- ఇదియే జీవితానందమూ......
చంద్ర:- చేరవే మోహినీ - దరిచేరవే భామినీ
చల్లగా మెల మెల్లగా పూల జల్లుగా హాయిగా
మంజరి:- మరులుగొలుపు నవ వసంతవేళా
ప్రియుని మురిపాలలో
సరిజోడుగా సరసమాడగా
బిడియ పడుచు మనసు
ఇద్దరు:- ఇదియే జీవితానందము......
మంజరి:- ప్రియా ! నీ బాహు బంధాలలో ప్రేమ పంధాలతో
సుమ బాలనై, రాగమాలనై నవ్యతారనై చేరనా
చంద్ర:- నిఖిల భువనాల సౌందర్యమంతా
నీదు నయనాల నిలచేను కాంతా
మంజరి:- నిలచి వెలిగేను నీ రూపమే
ఇద్దరు:- ఇదియే జీవితానందమూ......
చంద్ర:- పలుకవే రాణీ - కళావాణీ - కళ్యాణీ
మంజరి:- పలుకులో నీవే - మనసునీవే - మమతనీవే
తెలిసెనా రాజా - కళాభోజా - మనోజా
చంద్ర:- అందని అమృతాల జాలు - చిందే నీ మధురాధరాలు
మంజరి:- అందుమూ అనురాగమూ
ఇద్దరు:- ఇదియే జీవితానందమూ......

పాట నెం. 9 నేపథ్యం

చంద్రభాను - మత్స్య కన్య - మంజరి

చంద్ర:- ఏమో ఏమో - ఎదలోన పొంగే ఆనందం
ఏమో - ఎందుకో ?

మత్స్య:- ఎందుకా ?
అందు కేలే ఇందు కేలే
పొందుకోరి తరించే మహానందం ॥అందు॥

మంజరి:- నీ అందం. ఆనందం, మా ప్రేమ జీవన మకరందం

చంద్ర:- మరుమల్లెల మాలల ఊయెలలో
చిరునవ్వుల పువ్వుల తేలే
ప్రియ నందనునీ కనీ ముద్దుగొనీ
మురిసే విధానా - ఆనందం

మత్స్య:- చెలుని సల్లాపమే చెలికి ఉల్లాసమూ
సరస రాగాలతేలే సంతోషమూ
అందుకోరా - అందరారా
అంద చందాల పాపాయి అందీయరా - అందుకోరా

మంజరి:- నను గన్న వరాల పాపాయీ
నిను గన్న నాన్న రాలేదోయీ
నను జాలిగని, నిను ముద్దుగొనీ
లాలించు హాయి ఎప్పుడోయీ ॥నను గన్న॥

పాట నెం. 10 నేపథ్యం

అమ్మా ! నీ ఆశలన్ని తీరెనా - నీలాపనిందే మిగిలెనా
ప్రేమించేదే నేరమా - ప్రేమ ఫలమ్మె వైరమా
ఆశలు గోరుటే దోసమా - పతిసేవకు ఫలమే ద్రోహమా ॥అమ్మా॥
పాపమెరుగని పాపయే - దయలేని నీతికి గురియాయె
నిలువనీడయే లేదాయె - ఈ తల్లి శోకాలపాలాయె
ఓ ప్రేమమయా ! దయమాలినావా - కూరిమినే విడిచేవా
మానవ ధర్మం మరచేవా ॥అమ్మా॥
పాప నందుకో లేదాయె - తనచేత పెంచగా లేదాయె
ప్రేమ తెంచుకో లేదాయె - కన్నీరు నించుటే బ్రతుకాయె
ఓ పుణ్యవతీ నిన్నావరించే - చీకటి తొలగెనమ్మా
నీ శీలము గెలిచేనమ్మా ! అమ్మా......

* టెక్నీషియన్లు *

కథ	*	ఆదిత్య & రామకృష్ణశాస్త్రి
మాటలు	*	మల్లాది రామకృష్ణశాస్త్రి
పాటలు	*	సముద్రాల రాఘవాచార్య
డైరెక్టర్స్ ఆఫ్ ఫొటోగ్రఫీ	*	ఆది ఇరానీ అండ్ మెహ్లి ఇరాని
సౌండ్	*	జె. సూర్యనారాయణ
కళ	*	శేఖర్ అండ్ వాలి
నృత్యం	*	వెంపటి సత్యం అండ్ హీరాలాల్
ఎడిటింగ్	*	యన్. యస్. ప్రకాశం
మేకప్	*	హరిబాబు & కె. నాగేశ్వరరావు
దుస్తులు	*	బి. నారాయణమూర్తి
సెట్టింగ్స్	*	చంగయ్య
స్టిల్సు	*	సత్యం (జైహింద్ స్టుడియో)
పబ్లిసిటీ డిజైన్సు	*	స్టుడియో శర్మ, టి. వి. యస్.
పబ్లిసిటీ - ఎగ్జిక్యూటివ్	*	కె. యస్. సత్యనారాయణ
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	*	పి. సుబ్రమణ్యం
,, మానేజర్స్	*	వి. నాగేశ్వరరావు ఐ. నాగేంద్రరావు

** అసిస్టెంట్సు **

డైరెక్షన్	*	డి. కృష్ణమూర్తి
ఫొటోగ్రఫీ	*	చిరంజీవి
సౌండ్	*	తంబి
ఎడిటింగ్	*	బాలు
మేకప్	*	చిరంజీవి రావు
మ్యూజిక్	*	సి. హెచ్. సత్యం & మునుస్వామి

మ్యూజిక్ ఎసోసియేట్ * టి. వి. రాజు

స్పెషల్ ఎఫెక్ట్సు * మెహ్లి ఇరానీ

స్టుడియో * వీనస్

శ్రీ పద్మనాభ, విజయవాడ-3.

వెల: 10 నయాపైసలు

